సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
మంగళవారం,4 జూన్ 2024


# నేడు ఏలూరులో ట్రాఫిక్ మళ్లింపు..జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి



**ఏలూరు,మేజర్‌న్యూస్:** నేడు 4 తేదీ మంగళవారం జరగబోవు సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు నేపథ్యంలో ఏలూరులోని సీ.ఆర్ రెడ్డి ఇంజినీరింగ్ కళశాల వద్ద భద్రత కట్టుదిట్టం చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి సోమవారం రాత్రి ఒక ప్రకటనలో తెలిపారు. 144 సీ.ఆర్.పీసీ సెక్షన్, 30 పోలీసు యాక్టు అమల్లో ఉన్నందున ఓట్ల లెక్కింపు సిబ్బంది, బందోబస్తు పోలీసు సిబ్బంది, పోటీలో ఉన్న అభ్యర్ధులు, పోలింగు ఏజెంట్లు మినహా రాజకీయ పార్టీలకు సంబంధించిన వ్యక్తులు పోలీంగు కేంద్రమునకు రెండు కిలో మీటర్ల పరిసర ప్రాంతాలలో సంచరించరాదని ఎస్పీ పేర్కొన్నారు.ఓట్ల లెక్కింపు కేంద్రం పరిసరాల్లో వాహనాల రాకపోకలను నియంత్రించడం జరుగుతుందన్నార.యస్వీ రంగారావు విగ్రహం వద్ద నుండి సత్రంపాడు వరకు దారిని పూర్తిగా మూసివేయడంజరిగింది అన్నారు.ఏలూరు నుంచి వట్లూరు వైపు వెళ్ళకుండా జూట్ మిల్లు కూడలి వద్ద మినీ బైపాస్‌ను మూసివేయడం జరుగుతుంది.ఏలూరు నుంచి విజయవాడ వైపు వెళ్ళే, విజయవాడ నుంచి ఏలూరు వచ్చే అన్ని వాహనాలను దారి మల్లించడం జరుగుతుంది. విజయవాడ వైపు వెళ్ళే వాహనాలను అగ్నిమాపక కేంద్రం, శనివారపుపేట, దుగ్గిరాల మీదుగా జాతీయ రహదారి వైపు మళ్ళించడం జరుగుతుంది. విజయవాడ వైపు నుంచి వచ్చే వాహనాలను కలపర్రు టోల్ గేటు వై జంక్షన్ లోని యస్వీ రంగారావు విగ్రహం వద్ద దారి మళ్ళించి దుగ్గిరాల మీదుగా ఏలూరు వైపు వచ్చేలా చేయడం జరుతుందని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. దీనికి పోలీసులు తీసుకుంటున్న చర్యలకు సహకరించవలసినదిగా ఏలూరు జిల్లా ఎస్. పి.డి. మేరీ విజ్ఞప్తి చేశారు.ప్రశాంతి, ఐ.పి.యస్. గారు పత్రిక ప్రకటన ద్వారా తెలియ చేసినారు. అత్యవసరమైతే తప్ప ఎవరూకూడా జిల్లా కేంద్రానికి రాకపోవడం మంచిదని,అదే విధంగా జిల్లాలోని వివిధ ప్రాంతాలనుండి రాజకీయపార్టీలకు సంభంధించిన వ్యక్తులు కాని, మరి ఏవ్యక్తులుకాని జిల్లా కేంద్రానికి రాకపోవడం మంచిదని సూచించారు.

# నేటితో ఉత్కంఠతకు తెర

## - కొన్ని గంటల్లోనే కౌంటింగ్






(ఫైల్ ఫోటో)

- తొలుత పోస్టల్ బ్యాలెట్,ఆతర్వాతఈవిఎంలలోని ఓట్ల లెక్కింపు
- పార్టీల దశ, దిశ మార్చనున్న మహిళల ఓటింగ్
- ఎగ్జిట్ పోల్‌సర్వేలతో కూటమి,వైసీపీలో ఎవరి ధీమావారిదే! నరాలు తెగే ఉత్కంఠతతో పార్టీ శ్రేణులు

**ఏలూరు, సూర్య బ్యూరో :** గత నెల 13న సార్వత్రిక ఎన్నికలు జరగగా,23 రోజుల అనంతరం ఈనెల 4వ తేదీ మంగళవారం కౌంటింగ్ ప్రక్రియ జరగనుంది. ఉదయం 8 గంటల నుండి తొలుత పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు ప్రారంభమవుతుంది. అనంతరం ఈవీఎంల ఓట్ల లెక్కింపు జరగనుంది.ఒక్కోరౌండ్‌కు అర్ధగంట సమయం తీసుకునే అవకాశం కనిపిస్తోంది.కాగా ఇటీవలకాలంలో జాతీయ మీడియా,రాష్ట్ర ఎన్నికల సర్వేలు,వివిధ సంస్థల సర్వేలు (ఎగ్జిట్‌పోల్స్) వెల్లడించిన అంశాలతో అత్యంత ఉత్కంఠత ఏర్పడింది.ఈఎన్నికల్లోఅధికారవైయస్సార్సీపి ఒంటరిగా, టిడిపి–జనసేన–బిజెపి పార్టీలు ఎన్డీఏ కూటమిగా ఏర్పడి పోటీ చేయగా ,కాంగ్రెస్ పార్టీ కూడా రంగంలో నిలిచింది. ఎగ్జిట్ పోల్ సర్వేలు కొన్ని ఎన్‌డిఏ కూటమికి, మరికొన్ని వైయస్సార్సీపీకి అనుకూలంగా వెల్లడించాయి. ఈ సర్వేలతో తమదే విజయం అంటూ ఎవరికి వారే ధీమా వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా మెజార్టీ పట్టణ ఓటర్లు, ఎక్కువ శాతం మంది ప్రభుత్వ ఉద్యోగులు వైసీపీకి వ్యతిరేకంగా ఓటు వేశారనే ప్రచారం జోరుగా సాగుతోంది.కేంద్రంలోబిజెపి కూటమి అధికారంలోకి మరోసారి వస్తుందని కొన్ని జాతీయ మీడియా సంస్థలు ప్రకటించాయి.ఇదిలా ఉండగా ముఖ్యంగా రాష్ట్రంలో ఎన్డీఏ కూటమా?, వైసిపికి మళ్ళీ ప్రజలు పట్టం కట్టారా? ముఖ్యంగా అధికంగా ఓట్లు కలిగి, అధికంగా పోల్ అయిన మహిళల ఓట్లు ఎవరికి ఎక్కువగా అనుకూలంగా వచ్చాయి? అనే చర్చ రాష్ట్రంలో సర్వత్రా జరుగుతోంది. పట్టణాలలోఅధికంగావైసిపిప్రభుత్వంపైవ్యతిరేకతతోప్రజలు, ప్రభుత్వ ఉద్యోగులు ఎక్కువగా ఎన్డీఏ కూటమికి ఓట్లు వేశారని, అందువల్ల తమదే విజయమని టిడిపి,జనసేన, బిజెపి కూటమి నేతలు స్పష్టం చేస్తున్నారు. వైయస్ జగన్ అమలు చేసిన సంక్షేమ పథకాల ప్రభావంతో గ్రామీణ ప్రాంతాలలో ఎక్కువగా మహిళలు వైఎస్ఆర్సిపి కి ఓటు వేశారని, తమదే విజయమని ఆ పార్టీ గట్టి ధీమాతో ఉంది. ఈ విధంగా ఎవరి లెక్క వారికి పక్కాగా ఉంది. ఈదశలో ప్రజల మనోభావాలు,వారు వేసిన ఓట్లు ఈవీఎంలలో నిక్షిప్తమై ఉన్నాయి. నరాలు తెగే టెన్షన్లో ఆయా రాజకీయ పార్టీల అభ్యర్ధులు, నేతలు, కార్యకర్తలు, ప్రజలు ఉన్నారు. విజయం ఎవరిని వరిస్తుందో కొద్ది గంటలు నిరీక్షిస్తే రాష్ట్రంలో మళ్లీ వైఎస్ఆర్సిపి అధికారంలోకి వస్తుందా? టిడిపి జనసేను బిజెపి కూటమి మరోసారి అధికారంలోకి వస్తుందా? అనే విషయం వెల్లడి కానుంది.

# నేటి కౌంటింగ్‌కు సర్వం సిద్ధం

- కౌంటింగ్ అనంతరం కూడా పటిష్టమైన చర్యలు
- ఓట్ల లెక్కింపు కేంద్రం వద్ద నాలుగు అంచెల భద్రత



**ఏలూరు,మేజర్‌న్యూస్:**ఏలూరు జిల్లాలో సాధారణ ఎన్నికలు కౌంటింగ్ ప్రక్రియను పారదర్శకంగా సజావుగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకుజిల్లాయంత్రాంగం అన్ని రకాలుగా విస్తృత ఏర్పాట్లను పూర్తిచేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ తెలిపారు. సార్వత్రిక ఎన్నికలు–4 న మంగళవారం జరిగే ఓట్ల లెక్కింపు ప్రక్రియ నిర్వహణ సన్నద్ధతపై సంబంధిత వివరాలను జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ సోమవారం వెల్లడించారు.ఈవీఎంలలో ఓట్ల లెక్కింపునకుసంబంధించిసాయంత్రం4గంటలలోపు పోస్టల్ బ్యాలెట్ లకు సంబంధించి 5 గంటలలోపు పూర్తి ఫలితాలు అందించేందుకుఅన్నిఏర్పాట్లుపూర్తి చేశామన్నారు.

**నాలుగుఅంచెలభద్రత:** సురక్షితమైన వాతావరణాన్ని నిర్ధారించేందుకు కౌంటింగ్ కేంద్రం వద్ద పటిష్టమైన నాలుగు అంచెల భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేశారు. ఓట్ల లెక్కింపు అనంతరం కూడా శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు కొనసాగుతాయన్నారు.

**– సిబ్బంది నియామకము – మైక్రో అబ్జర్వర్లు:** 292 మంది మైక్రో అబ్జర్వర్‌లను నియమించామన్నారు. కౌంటింగ్ సూపర్‌వైజర్,కౌంటింగ్ అసిస్టెంట్:577మందిని కౌంటింగ్ సిబ్బందిగానియమించామన్నారు.పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ ఉదయం 8.00 గంటలకు ప్రారంభమవుతుందని, ఈవీఎంకౌంటింగ్ఉదయం8.30 గంటలకు ప్రారంభమవుతుందన్నారు. కౌంటింగ్ ఏజెంట్లను ఉదయం 7 గంటల తర్వాత ఎట్టిపరిస్థితుల్లోనూ లోనికి అనుమతించబడరని, కౌంటింగ్ పూర్తయ్యే వరకు కౌంటింగ్ ఏజెంట్లు కౌంటింగ్ కేంద్రం నుండి బయటకు వెళ్లడానికి అనుమతించబడరన్నారు.రిటర్నింగ్ అధికారి (ఆర్‌ఓ) టేబుల్ వద్ద పోటీ చేసే అభ్యర్థి లేదా ఎన్నికల ఏజెంట్‌లలో ఎవరోఒకరిని మాత్రమే అనుమతించడం జరుగుతుందన్నారు.

## ఆటలు వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు



**నరసాపురం,మేజర్ న్యూస్ :** ఆటలు ఆడటం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని, వాటితో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ కానూరి బుజ్జి అన్నారు. గత 10 రోజులుగా టైలర్ హై స్కూల్ గ్రౌండ్ నందు చిక్కాల చంద్రశేఖర్, అంజూరి నాని స్మారక టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలు నిర్వహిస్తున్నారు. సోమవారం బహుమతుల ప్రధానోత్సవ సభ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైనస్మారక కానూరి బుజ్జి మాట్లాడుతూ ప్రభుత్వం ఇటీవల కాలంలో క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వటం లేదని, ఆటలు ఆడుకునేందుకు స్త లాలను కూడా కేటాయించడం లేదని ఇప్పటికైనా ప్రభుత్వం క్రీడాకారులకు ఆట స్థలం కేటాయించాలని కోరారు. జనసేన నాయకులు వర్ధన్నప్రసాద్,రౌతుల శ్రీనివాస్, నరేష్, సచ్చింబాబు,బాబి ఆర్గనైజింగ్ కమిటీ గంటా మధు దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.విన్నర్స్ గా మహేష్ లెవెన్ శ్రీహరి పేట, గంధం కిషోర్ 11 గ్రౌండ్ యూత్,స్పాన్సర్స్‌గా అవినాష్, నరేష్ రామవరపు శ్రీరామ్, అడ్డాల రమేష్, మేడిశెట్టి బాలు తదితరులు పాల్గొన్నారు.

## 'సూర్య' వార్తకు స్పందన

### - ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీలకు ఏసి సౌకర్యం కల్పించిన జిల్లా కలెక్టర్



**ఏలూరు,మేజర్ న్యూస్:** స్థానిక జిల్లా ప్రభుత్వ హాస్పిటల్లో గర్భిణీలు, పసిపిల్లలు ఏసీలు లేక ఉక్కపోతతో ఇబ్బంది పడుతు న్నారని సోషల్ మీడియా లో,సూర్య దినపత్రికలో వచ్చిన వార్తకు వెంటనే ఏలూరు జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ స్పందించారు. గర్భిణుల ఇబ్బందులను తెలుసుకొని వెంటనే ఏసీలను ఏర్పాటు చేశారు. హాస్పిటల్లోనే గర్భిణుల బాధలను తెలుసుకొని కలెక్టర్ వెంటనే స్పందించినందుకు జిల్లా కలెక్టర్‌కి హాస్పటల్లో ఉన్న గర్భిణులు కృతజ్ఞతలు తెలిపారు.

## నేడు ఏలూరు జిల్లాలో లోకల్ హాలిడే

**ఏలూరు,మేజర్‌న్యూస్:** నేడు నాలుగో తేదీ మంగళవారం ఓట్ల లెక్కింపు సందర్భంగా ఏలూరు జిల్లాలో లోకల్ హాలిడేగా ప్రకటిస్తున్నట్టు జిల్లా కలెక్టర్ వే. ప్రసన్న వెంకటేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, అల్లర్లకు తావు లేకుండా జిల్లా ప్రజలు సహకరించాలని కోరారు. ప్రజాస్వామ్యంలో గెలుపు, ఓటములు సహజమని, ఎదుటి పార్టీపై, వ్యక్తులపై కవ్వింపు చర్యలు, దుష్ప్రచారాలు చేస్తే చట్ట ప్రకారం కఠినమైన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు.

## పొరపాట్లకు తావులేకుండా పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు

### - అధికారులకు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశం



**భీమవరం,మేజర్ న్యూస్:** ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలు అనుసరించి 4వ తేదీ మంగళవారం జరిగే ఎన్నికల కౌటింగ్‌లో పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు ప్రక్రియను ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా కౌంటింగ్ పారదర్శకంగా,పకడ్బందీగా నిర్వహించాలని సంబంధిత అధికారులను జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు ప్రక్రియపై ఏఆర్‌ఓలు, పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ సూపర్వైజర్లు, మైక్రో అబ్జర్వర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లుకు భీమవరం విష్ణు కాలేజీ లైబ్రరీ హాల్ నందు సోమవారం శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ బ్యాలెట్ లెక్కింపుపై సంబంధిత అధికారులకు ఏవిధమైన అవగాహన వుందో తెలుసుకునేందుకు వారి వద్దకు వెళ్లి పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టి,వారు వెలిబుచ్చిన పలు అంశాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ జె.ఉదయ భాస్కరరావు,ఎన్నికల సెక్షన్ పర్యవేక్షకులు చందన దుర్గాప్రసాద్,డిప్యూటీ తాసిల్దార్ మద్రాపు సన్యాసిరావు, పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలకు అనుగుణంగా ఓట్ల లెక్కింపు





### -జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్

**ఏలూరు,మేజర్ న్యూస్:** కౌంటింగ్ ప్రక్రియకు సంబంధించి శిక్షణలో అందించిన సూచనలు, ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలకు అనుగుణంగా ఓట్ల లెక్కింపు చేయాలనీ జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ చెప్పారు. స్థానిక సర్ సి.ఆర్.రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గం ఓట్ల కౌంటింగ్ సిబ్బందికి ఏర్పాటుచేసిన శిక్షణా కార్యక్రమంలో కలెక్టర్ సిబ్బందికి కౌంటింగ్ పై దిశా నిర్దేశం చేశారు.సందర్భంగా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ తమకు ఏమైనాసందేహాలుంటే వెంటనే నివృత్తి చేసుకోవాలని,ఓట్ల లెక్కింపులోసిబ్బంది ఎటువంటి కంగారు,గందరగోళం లేకుండా ప్రశాంతమైన మనస్సుతో కౌంటింగ్ విధులకు హాజరు కావాలన్నారు. కౌంటింగ్ సిబ్బంది విధులకు సంబందించిన కౌంటింగ్ టేబుల్ కేటాయింపుపై ర్యాండమైజేషన్ మంగళవారం ఉదయం 5 గంటలకు జరుగుతుందన్నారు. జూన్,4వ తేదీన ఉదయం 7 గంటల నుండి ప్రారంభమవుతుందన్నారు. ఓట్ల లెక్కింపునకు కౌంటింగ్ హాలులో 14 టేబుల్స్ అసెంబ్లీ,14 టేబుల్స్ పార్లమెంట్ కు మొత్తం 28 టేబుల్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఓట్ల సంఖ్యను బట్టి 16 నుండి 21 రౌండ్లవరకుకౌంటింగ్ఉంటుందన్నారు. అనంతరం, నూజివీడు, కైకలూరు, ఏలూరు,తదితర నియోజకవర్గాల కౌంటింగ్ సిబ్బందికి అందిస్తున్న శిక్షణా కార్యక్రమాలు, టేబుల్స్ ఏర్పాట్లను ఎన్నికల సాధారణ పరిశీలకులు కృష్ణకాంత్ పాఠక్ తో కలిసి కలెక్టర్ పరిశీలించారు.ఈ కార్యక్రమంలోజిల్లాపరిషత్‌సీఈఓ కె.సుబ్బారావు, రిటర్నింగ్ అధికారులు ఎన్.ఎస్.కె.ఖాజావలి, కె.అద్దయ్య, వై.భవానీశంకరి,ముక్కంటి,వివిధ శాఖల అధికారులు, కౌంటింగ్ సిబ్బంది, ప్రభృతులు పాల్గొన్నారు.

## వ్యాన్ డీ కొని ఒకరి మృతి : ఇద్దరికి తీవ్ర గాయాలు

### తీవ్ర గాయాలతో ఇద్దరు యువకులు మృతి చెందిన వర్సా సంతోష్







**వేలేరుపాడు,మేజర్ న్యూస్ :** వ్యాన్ డీ కొనడంతో ఓ యువకుడు అక్కడికక్కడే మృతి చెందగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలు అయిన సంఘటన ఏలూరు జిల్లాలోని వేలేరుపాడుమండలంలో సోమవారం చోటు చేసుకుంది.మృతుని తండ్రి వర్సా నాగేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం..తన కుమారుడైన వర్సా సంతోష్(21) మరో ఇద్దరితో కలసి గ్లామర్ బైక్ నం.(ఏపీ 37 ఇ హెచ్ 2157)పై తమ స్వగ్రామ మైన కుకు నూరు మండలం నెమలి పేట నుండి గుబ్బల మంగమ్మ గుడి వద్దకు చేరుకునే క్రమంలో మార్గమధ్యంలో వ్యాన్ నం.(టీ యస్ 10 యూ.డి2745) డీ కొనడంతో వర్సా సంతోష్ అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపారు.ఈ ప్రమాదం మండలంలోని కోయ మాదారం ప్రభుత్వ పాఠశాల సమీపంలో జరిగింది.మరో ఇద్దరైన నెమలి పేట గ్రామానికి చెందిన కంటి పల్లి ప్రవీణ్, కంగాల రాము అనే యువకులకు తీవ్ర గాయాలు కావడం తో జంగారెడ్డి గూడెం ప్రభుత్వ వైద్య శాలకు మెరుగైన చికిత్స కోసం 108 వాహనం లో తరలించారు.యస్ ఐ యూ.లక్ష్మి నారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## నేటి కౌంటింగ్ నేపథ్యంలో బందోబస్తు రిహార్సల్





**ఏలూరు,మేజర్ న్యూస్:** 4వ తేదీన నిర్వహించే కౌంటింగ్ నేపథ్యంలో సిబ్బందికి బందోబస్తులో నిర్ణయించిన ప్రదేశాలలో విధి నిర్వహణ ఎలా చేయాలి అనే విషయాలపై దశ దిశ నిర్దేశించి తగిన సూచనలు,సలహాలు జిల్లా ఎస్పీడి.మేరిప్రశాంతి ఇచ్చారు. కౌంటింగ్ కొరకు ఏర్పాటు చేయబడిన బందోబస్తు రిహార్సల్ క్షేత్రస్థాయిలో పరిశీలన చేసిన జిల్లా ఎస్పీ ,అభ్యర్థులను అధికారులను కౌంటింగ్ ఏజెంట్లను ఏవిధంగా తనిఖీలు నిర్వహించాలి యూ పద్ధతుల్లో ఎవరెవరిని ఎలా పంపించాలి అనే విషయాలపై సిబ్బందికి తగిన ఆదేశాలు జిల్లాఎస్పీ ఇచ్చారు.జిల్లాఎస్పీతో పాటుగా అవినీతి నిరోధక శాఖ జె.డిసుప్రజా,అదనపు ఎస్పీ అడ్మిన్ జి స్వరూప రాణ,డీఎస్పీలు ప్రభాకర్ రావు, ఈ శ్రీనివాసులు లక్ష్మయ్య సురేష్ కుమార్ రెడ్డి, ఎస్.బి ఇన్స్పెక్టర్లు మల్లేశ్వరరావు,ఆది ప్రసాద్, ఎస్ఐలు ,సిఐలు పాల్గొన్నారు.

## సమాజ సేవలో పునరంకితమైన ఆముదాల కుటుంబం



**ముసునూరు,మేజర్ న్యూస్:** ముసునూరు మండలం రమణక్కపేట గ్రామంలో సోమవారం సిపిఐ నేత ఆముదాల తిరుపతయ్య తృతీయ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ లిబరేషన్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి హరినాథ్ మాట్లాడుతూ సామాజిక సేవలో ఆముదాల తిరుపతయ్య కుటుంబం అంకితమయ్యిందన్నారు. చదువు, పోరాడు నినాదంతో కమ్యూనిస్టువాదిగా నిత్య పోరాటం చేసిన తిరుపతయ్య కుటుంబం ఆదర్శనీయమన్నారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి రాయంకుల లక్ష్మణరావు, సిపిఐ నూజివీడు ఏరియా కార్యదర్శి బత్తుల వెంకటేశ్వరరావు, రైతు సంఘం నాయకులు కూచిపూడి నాగేశ్వరరావు, ఏఐసిసిటియు జిల్లా కార్యదర్శి వేముల బక్కయ్య, రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి ములుగు శ్యాము మోహన్, కామ్రేడ్ తిరుపతయ్య కుమారుడు, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర మాజీ కార్యదర్శి ఆముదాల కాంతారావు, తిరుపతయ్య కుమార్తె, బాపులపాడు మండలం కొత్తపల్లి గ్రామ మాజీ సర్పంచ్ బొకినాల కాంత కుమారిలు తిరుపతయ్యకు ఘన నివాళి అర్పించారు.

సూర్య
పశ్చిమ గోదావరి
మంగళవారం
4 జూన్ 2024


# కాపు సంక్షేమ సంఘ తూ.గో.జిల్లా కో-ఆర్డినేటర్‌గా నాగ శేషు



**కాకినాడ/ఏలూరు,మేజర్ న్యూస్:** కాపు సంక్షేమ సేవాసంఘు ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా కో–ఆర్డినేటర్‌గా కోనసీమకు చెందిన ప్రముఖ హైకోర్టు న్యాయవాది తోట నాగ శేషు నియమితులయ్యారు.వ్యవస్థాపక అధ్యక్షులు పులి శ్రీరాములు ఉత్తర్వులు జారీ చేశారు.సంస్థ ఆశయాలకు అనుగుణంగా కాపుల ఐక్యతకు కృషిచేయాలన్నారు. రెండు నెలల్లో రాష్ట్రం లోని అన్ని జిల్లాలు,అసెంబ్లీ నగర పట్టణ మండల గ్రామకమిటీలను నియమిస్తా మన్నారు.కాపుసంక్షేమ సేవాసంఘానికి ఇప్పటికే రాష్ట్రం లో 80శాతం సామాజిక మద్దత్తు పొందామని పులి శ్రీరాములు తెలిపారు.

# నిత్యాన్నదానానికి రూ.1లక్ష విరాళం

**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్:** చిన్న వెంకన్న ఆలయ నిత్య అన్నదాన ట్రస్ట్ కు టి నర్సాపురం మండలం మెట్టగూడెం గ్రామానికి చెందిన రాటాల రాజు భార్గవిలు సోమవారం ఉదయం స్వామి అమ్మవారిని దర్శించడం ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు.అనంతరం ఆలయ ఆఫీసు వద్ద నంద్యాల హిమ పేరున నిత్యాన్నదాన ట్రస్ట్ రూ. 1లక్ష 16లు ఆలయ సిబ్బందికి అందజేశారు.దాతకు దేవాలయ ఈవో వేంద్ర త్రినాధరావు నిత్యాన్నదాన పత్రాలను స్వామివారి ప్రసాదాలను అందించి అభినందనలు తెలిపారు. ఏఈఓ మెట్పల్లి దుర్గారావు, సూపరిడెంట్ రమణ రాజు సిబ్బంది వున్నారు.



# వేసవి శిక్షణలో డెకరేషన్ ఐటమ్స్ తయారు

**నర్సాపురం,మేజర్‌న్యూస్** : ప్రధమ శ్రేణి శాఖా గ్రంధాలయం నందు జరుగుచున్న వేసవిజ్ఞాన శిక్షణ తరగతులలో భాగంగా సోమవారం వేసవి విజ్ఞాన శిబిరంలో పాల్గొన్న పిల్లలు చేతనీతికథలు చదివించడం, చెప్పించడం జరిగింది. చిత్రలేఖనంలో తోట శ్రీనివాస్ ఆర్టిస్ట్ శిక్షణను ఇచ్చారు. రిసోర్స్ పర్సన్ జీవన్ కుమార్ క్రాఫ్ట్ వర్క్ లో శిక్షణరంగు కాగితములతో వివిధరకాల అందమైన పుష్పగుచ్చాలు డెకరేషన్ ఐటమ్స్ తయారు చేశారు. టి కృష్ణ యోగ క్లాసులు,క్యారమ్స్, చెస్ గేమ్స్ ఆడించారు. రోటరీ క్లబ్ వారు పాల్గొని పిల్లలకు బహుమతులు అందజేశారు. వాకర్స్ క్లబ్ మెంబర్ బి.కృష్ణమూర్తి వారి జన్మదినం సందర్భంగా పిల్లలకు స్నాక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ జి సత్యవతి, అసిస్టెంట్ గవర్నర్ టి. శ్రీనివాస్ బాబు, ట్రెజరర్ బి.సూర్య కుమారి,ఆరేటి వేణు, బి వరలక్ష్మి,ఎస్ రామారావు, శాస్త్రవేత్త ఆర్ సుబ్బారావు, హెచ్ ఆర్ డి డైరెక్టర్ సిహెచ్ శ్రీనివాస్, భాస్కర్ శర్మ ,సుధీర్ మోహన్, సూర్యం బాబు, ప్రవీణ్, జ్ఞాన ప్రకాష్ , హరిత ,నలిని తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం గ్రేడ్




వన్ లైబ్రేరియన్ కే జే ఎస్ ఎల్ కుమారి ఆధ్వర్యంలో జరిగింది.

## డ్రైన్లలో సిల్ట్ తొలగింపును పరిశీలించిన కమిషనర్



**నరసాపురం,మేజర్ న్యూస్ :** పట్టణంలోని ప్రధాన డ్రైన్లలో షిల్ట్ తొలగింపు పనులు చురుగ్గాసా గుతున్నాయి.వర్షాకాలం సమీపిస్తు న్నందున మురుగునీరు రోడ్లపైకి రాకుండా చర్యలు తీసుకుం టున్నారు. దీనిలో భాగంగాపట్టణంలోని మేజర్ డ్రైన్ లలో పేరుకు పోయిన మట్టి, చెత్తను తొలగిస్తున్నారు. సోమవారం మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కేవెంకటేశ్వరరావు పనులను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్తిస్థాయిలో మట్టి, చెత్తను తొలగించాలని ఆదేశించారు. ప్రతిరోజు ముగ్గురు కార్యదర్శులను పనుల పర్యవేక్షణకు నియమించినట్లు తెలిపారు. వర్షాకాలంలో నీరు రోడ్లపైకి రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. పట్టణంలోని చిన్న డ్రైన్ లలోని చెత్తను స్థానిక సిబ్బంది తొలగిస్తారని కమిషనర్ తెలిపారు.

# రైతులకు పంట రుణాల రాయితీగా సున్న వడ్డీ జమ

**ఏలూరు,మేజర్ న్యూస్:** జిల్లాలోని ఏలూరు మండలంలకు సంబంధించి రబీ 2021-22 సీజనుకు గాను 242మంది రైతులకు రూ. 4.16 లక్షలు, ఖరీఫ్ 2022-23 సీజనుకు గాను 132 మంది రైతులకు 2.70 లక్షల రూపాయలను సున్న వడ్డీ పంట రుణాల రాయితీగా రైతుల ఖాతాలలో నేరుగా జమ చేయడం జరిగిందని సోమవారం జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.కె. హబీబ్ భాషా ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున ఇంకను చెల్లించాల్సిన సున్న వడ్డీ పంట రాయితీలను రాబోయే రోజులలో నేరుగా రైతుల ఖాతాలో జమ చేయుటకు తగు చర్యలు తీసుకోబడునని తెలియజేశారు.

## రికార్డ్ స్థాయిలో చిన్న వెంకన్న ఆలయ హుండీ ఆదాయం





**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్:** ద్వారకాధీశుని హుండీ లెక్కింపు సోమవారం అత్యంత భద్రతా వలయంలో 28 రోజులకు గాను లెక్కించగా శ్రీవారికి నగదు రూపేణా రూ.3 కోట్ల 15 లక్షల 85 వేల 574 లు భక్తులు చే సమర్పించిన కానుకల రూపేనా బంగారం 234 గ్రాములు వెండి 7.650 గ్రాములు పాత రూ.500 నోట్లు (27)1000 (2) 2000 (13) నోట్లు పలు దేశాల విదేశీ కరెన్సీ నోట్లు లభించినట్లు.ఆలయ ఈవో వేంద్ర త్రినాధరావు తెలిపారు. హుండీ లెక్కింపులో అన్ని విభాగాల దేవస్థానం సిబ్బంది,శ్రీవారి సేవకులు పాల్గొన్నారు.

# ఏలూరు జిల్లాలో 4వ తేదీ మద్యం అమ్మకాలు నిషేధం

- దెందులూరు నియోజకవర్గంలో 4,5 తేదీలలో మద్యం బంద్

**ఏలూరు,మేజర్ న్యూస్:** ఏలూరు జిల్లాలో ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా ఈనెల 4వ తేదీన మద్యం అమ్మకాలపై నిషేధం విధించడంజరిగిందని జిల్లా మధ్య నిషేధ మరియు అబ్కారీ అధికారి డాక్టర్ ఆర్ ఎస్ . కుమారీశ్వరన్ కుమరేశ్వరన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా లోని (152) మద్యం దుకాణాలు, (16) బార్లు,(02) టూరిజం బార్లు, (251) కల్లు దుకాణాలు, (02) డిస్టలరీస్ మరియు (01) ఎ.పి.ఎస్.బి.సి.ఎల్. మద్యం డిపో లకు ది 03.06.2024 రాత్రి నుండి 5వ తేదీ ఉదయం వరకు మూసివేయడం జరుగుతుందన్నారు. దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గంకు సంబంధించి ఈనెల 4, 5 తేదీలలో మద్యం అమ్మకాలపై నిషేధం విధించడం జరిగిందనన్నారు.4,5 తేదీలు డ్రై డేస్‌గా ప్రకటించిన కారణంగా, దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గం లో గల (23) మద్యం దుకాణాలు, (01) టూరిజం బారు, (48) కల్లు దుకాణాలు మరియూ (01) డిస్టలరీస్ లకు 3వ తేదీ రాత్రి నుండి 6వ తేదీ ఉదయం వరకు మూసివేయడం జరుగుతుందని కుమారీశ్వరన్ ఆ ప్రకటనలో తెలిపారు.

## భవిష్యత్తు త్రీడీ ప్రింటింగ్ టెక్నాలజీదే

- ఏపీ నిట్ రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్:** భవిష్యత్తు త్రీడి ప్రింటింగ్ టెక్నాలజీ రంగానిదేనని ఏపీ నిట్ రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి సూచించారు. సంస్థలోని మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో త్రీడి ప్రింటింగ్ టెక్నాలజీపై 8,9,10వ తరగతి విద్యార్థులకు 5 రోజులపాటు నిర్వహించనున్న ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. ముఖ్య అతిధి దినేష్ శంకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలో అత్యంత వేగంగా విస్తరిస్తున్న రంగాల్లో త్రీడి ప్రింటింగ్ రంగం ఒకటని తెలిపారు. ఈ టెక్నాలజీని ఉపయోగించి వివిధ రకాల నాణ్యమైన వస్తువులు, బొమ్మలు, భవనాలు, వంతెనలను నచ్చిన డిజైన్లలోఎంతో అందంగా, ఆకర్షణీయంగా తీర్చిదిద్దుకోవచ్చని చెప్పారు. డీన్ స్టూడెంట్ వెల్ఫేర్ డాక్టర్ జీబి వీరేష్ కుమార్, మెకానికల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డాక్టర్ టి.బాబూరావు మాట్లాడుతూ త్రీడి ప్రింటింగ్ టెక్నాలజీ విభిన్న రంగాల్లో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ గా డాక్టర్ టి.కార్తికేయ శర్మ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆచార్యులు డాక్టర్ వి.సందీప్, డాక్టర్ పి.శంకర్ తోపాటు ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలకు చెందిన 44 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## పంట బోధిని ఆక్రమించి చేపల చెరువు తవ్వకం



**కైకలూరు,మేజర్ న్యూస్** : పంటకాలవను సైతం ఆక్రమించి చేపల చెరువు తవ్విన వైనం కైకలూరు మండలం వరాహపట్నం గ్రామంలో చోటుచేసుకుంది.ఫిర్యాదుదారుడు పామర్తి రాంబాబు తెలిపిన వివరాల మేరకు వరాహపట్నం గ్రామంలో కోపర్తి రవికుమార్ అనే వ్యక్తికి రీసర్వే నెం.18013, 18014లో 20 ఎకరాల భూమి ఉన్నదని ఆ భూమి రెండు చెరువులుగా ఉండటంతో దానిని ఏకచెరువు చేయుటకు మధ్యలో అడ్డుగా ఉన్న పంట బోధిని 200 గజాలను ఆక్రమించి ఏకచెరువు చేయడానికి అక్రమార్కులు పాల్పడుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. పంట బోధిని ఆక్రమించడం వలన పంట బోధి కింద ఉన్న 30 ఎకరాల ఆయుకట్టుకి నీరు వెళ్లడానికి ఇబ్బందిగా మారి తమ భూములు బీడుగా మారే అవకాశాలు ఉన్నాయన్నారు. గ్రామ రెవెన్యూ అధికారి రామస్వామికి తెలిపినా పట్టించుకోవడంలేదని ఆరోపించారు.పంట బోధిని ఆక్రమించి తవ్వుతున్న చేపల చెరువును నిలుపుదల చేయాలని కైకలూరు తాసిల్దార్, పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు పామర్తి రాంబాబు తెలిపారు.

# ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు

**కైకలూరు,మేజర్ న్యూస్:** కైకలూరు టౌన్ ఇన్స్పెక్టర్ ఆకుల రఘు మాట్లాడుతూ గత నెల 13వ తేదీ జరిగిన సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో కైకలూరు నియోజకవర్గంలో ప్రజలందరూ శాంతియుతంగా ఎన్నికల నిర్వహణ కొరకు పోలీసు వారికి అన్ని విధాల సహకరించిన నేపథ్యంలో కైకలూరు నియోజకవర్గ ప్రజలందరినీ అభినందిస్తున్నానని అన్నారు. ఈ నెల 4వ తేదీ మంగళవారం జరిగే కౌంటింగ్ నేపథ్యంలో ప్రజలు అదే సహకారాన్ని అందించాలని, ప్రజాస్వామ్యంలో గెలుపు ఓటములు సహజమని ఎదుట




పార్టీ వారిని కవ్వింపు చర్యలకు గాని వారిపై దుష్ప్రచారాలు చేయడం గాని సోషల్ మీడియా మాధ్యమాలలో విమర్శలు చేయరాదని అన్నారు. కౌంటింగ్ నేపథ్యంలో ప్రతి ఒక్కరు సమన్వయంతో ఉండాలని తెలిపారు. ఏదైనా సమస్య ఉన్న పోలీస్ వారికి తెలియచే యాలని సిఐ రఘు కోరారు. వెంటనే ఆ సమస్యను పరిష్కరిస్తామని,సోషల్ మీడియా మాధ్యమాలలో దుష్ప్రచారాలను నమ్మవద్దని గెలుపొందిన అభ్యర్థుల ర్యాలీలు నిర్వహించాలన్న పోలీసు వారి ముందస్తు అనుమతులు పొందాలని,బాణసంచా కాల్చరాదని పేర్కొన్నారు.

# ప్రైవేట్ విద్యాసంస్థల్లో విద్యా హక్కు చట్టం అమలు

-కౌన్సిల్ ఫర్ సిటిజెన్ రైట్స్
ప.గో.జిల్లా ఇన్చార్జి నల్లి నాగరాజు

**మొగల్తూరు,మేజర్ న్యూస్:** పశ్చిమ గోదావరి జిల్లాలోనీ అన్ని మండలాల్లో విద్యాహక్కు చట్టాన్ని పటిష్టంగా అమలు చేసేందుకు జిల్లా విద్యాశాఖ అధికారులు చర్యలు చేపట్టాలని కౌన్సిల్ ఫర్ సిటిజెన్ రైట్స్ జిల్లా ఇన్చార్జి నల్లి నాగరాజు విద్యాశాఖ అధికారులను డిమాండ్ చేశారు. సోమవారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ విద్యా హక్కు చట్టం 2009 ను అధికారులు పటిష్టంగా అమలు చేయాలని నిబంధనలకు వ్యతిరేకంగా పనిచేసే ప్రైవేటు కార్పొరేట్ స్కూల్ లపై వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిబంధనలకు వ్యతిరేకంగా ముందస్తు అడ్మిషన్లు చేస్తూ పుస్తకాలు యూనిఫామ్ లు వారు చెప్పిన దుకాణాలలోనే కొనాలని విద్యార్థుల తల్లిదండ్రుల పై




ఒత్తిడి తేవడం సరైనది కాదని అన్నారు. ప్రతి ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలో 25శాతం సీట్లను నిరుపేదలకు ఉచితంగా కేటాయిం చాలని నిబంధనలు ఉన్నప్పటికీ వాటిని ప్రైవేట్ విద్యా సంస్థలు ఏ మాత్రం పట్టించుకోకుండా ప్రవేట్ విద్యా సంస్థల తీరుపై ఆయన మండి పడ్డారు. విద్యార్థుల సమస్యలపై అధికారులు దృష్టి పెట్టాలని, అధిక ఫీజులు వసూళ్లు చేస్తున్న విద్య సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని,లేనిపక్షంలో విద్యార్థులు వారి తల్లిదండ్రులతో,కలిసి వచ్చే ప్రజాసంఘాల నాయకులతో కలిసి పోరాడటానికి సిద్ధంగా వున్నాం అని కౌన్సిల్ ఫర్ సిటిజెన్ రైట్స్ ఇన్చార్జి నల్లి నాగరాజు అన్నారు.

# ఓట్ల లెక్కింపునకు సర్వం సిద్ధం

- పార్లమెంట్ కు 13 మంది, 7 అసెంబ్లీలకు 86 మంది అభ్యర్థులు పోటీ

**ఏలూరు,మేజర్ న్యూస్:** జిల్లాలో ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ మంగళవారం నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయని జిల్లా జాయింట్ కలెక్టర్ బి. లావణ్య వేణి చెప్పారు. స్థానిక సర్ సి.ఆర్. రెడ్డి ఇంజనీరింగ్ కాలేజ్ లోని కౌంటింగ్ కేంద్రంలో ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 4వ తేదీ మంగళవారం ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభం అవుతుందని, మొదటగా పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు ప్రారంభమైన అనంతరం 8. 30 నిలకు ఈవీఎం లలో ఓట్ల లెక్కింపు ప్రారంభవుతుందన్నారు. జిల్లాలో ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గంలో 13 మంది, 7 అసెంబ్లీ నియోజకవర్గాలకు 86 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారన్నారు. జిల్లాలో షుమారు 17 వేల 500 పోస్టల్ బ్యాలెట్ లు లెక్కించవలసి ఉందన్నారు. ఆయా నియోజకవర్గాల వారీ పోలింగ్ స్టేషన్ ల ఆధారంగా 16 నుండి 21 రౌండ్లు ఓట్ల లెక్కింపు ఉంటుందన్నారు. ఓట్ల లెక్కింపునకు 869 మంది సిబ్బందిని నియమించడం జరిగిందని, వీరిలో ఒక్కక్క టేబుల్‌కి



కౌంటింగ్ సూపెర్వైజర్, కౌంటింగ్ అసిస్టెంట్, మైక్రో అబ్జార్వర్ ఉంటారన్నారు. కౌంటింగ్ హాలులోకి సెల్ ఫోన్,ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి ఉందన్నారు. లెక్కింపు కేంద్రం వద్ద వాహనాల పార్కింగ్ కోసం కౌంటింగ్ అధికారులకు ఏజెంట్లకు, మీడియా కు వేరువేరుగా పార్కింగ్ జోన్ లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. .

# ఓట్ల లెక్కింపులో ప్రతిక్షణం అప్రమత్తంగా ఉండాలి

**ఏలూరు,మేజర్ న్యూస్:** నేడు 4వ తేదీన జరిగే ఓట్ల లెక్కింపు విషయంలో ప్రతిక్షణం అప్రమత్తంగా ఉండాలని సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితేష్ కుమార్ వ్యాస్ అన్నారు. న్యూఢిల్లీ నుంచి సోమవారం సాయంత్రం జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్,జిల్లా ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కౌంటింగ్ అనంతరం కూడా అత్యంత అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో స్థానిక ఎన్ఐసి నుంచి జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్,జిల్లా ఎస్పీ బి.మేరీ ప్రశాంతి,కౌంటింగ్ పరిశీలకులు రామ్ పి మీనా,డి ఆర్ ఓ డి పుష్పమణి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ ఓట్ల లెక్కింపుకు పూర్తిస్థాయిలో సన్నద్ధంగా ఉన్నామన్నారు. పోస్టల్ బ్యాలెట్ లెక్కింపుకు సంబంధించి పార్లమెంటుకు 14 టేబుల్స్,5 అసెంబ్లీ




నియోజకవర్గాలకు రెండు టేబుల్స్,ఒక అసెంబ్లీ నియోజకవర్గం 3 టేబుల్స్, ఒక అసెంబ్లీ నియోజకవర్గానికి 4 టేబుల్స్ చొప్పున ఏర్పాటు చేశామన్నారు.

# బస్సులకు ఫిట్నెస్ టెస్ట్ డ్రైవ్

- నిర్వహించిన ఎంవిఐ సురేంద్ర సింగ్ నాయక్



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్:** స్థానిక ఆర్టీవో కార్యాలయం వద్ద ఎంవిఐ ని ఇన్స్పెక్టర్ డి.సురేంద్ర సింగ్ నాయక్ ఆధ్వర్యంలో తాడేపల్లిగూడెం నియోజకవర్గ పరిధిలోని వివిధ పాఠశాలలకు చెందిన బస్సులకు ఫిట్నెస్ టెస్ట్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంవిఐ సురేంద్ర సింగ్ నాయక్ మాట్లాడుతూ మొత్తం 320 స్కూల్ బస్సులకు గాను 272 బస్సులు అన్ని విధాలుగా ఫిట్నెస్ కలిగి ఉన్నందున ఫిట్నెస్ సర్టిఫికెట్లు జారీ చేశామన్నారు. మిగిలిన 48 బస్సులకు మరమ్మత్తులు చేయించాలని సూచించామన్నారు. పూర్తి కండిషన్‌లో లేకుండా స్కూల్ బస్సులు నడపడానికి వీలులేదని, కొద్దీ రోజుల్లో తిరిగి పాఠశాలలు ప్రారంభం అవుతున్న నేపథ్యంలో మిగిలిన బస్సులు పూర్తి స్థాయిలో మరమ్మతులు పూర్తి చేసుకుని తమ వద్ద నుండి ఫిట్నెస్ సర్టిఫికెట్ పొందాలని తెలిపారు.

# కోడి పందాల శిబిరంపై దాడి 15 మందిపై కేసు యమోదు



**ఏలూరు,మేజర్ న్యూస్:** స్థానిక వన్ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్.రాజశేఖర్‌కు అందిన సమాచారం మేరకు ఏలూరు వన్ టౌన్ ఎస్ఐ నవీన్,సిబ్బందితో ఉదయం 6గంటలకు కోడిపందాల శిబిరంపై దాడి చేశారు.పోణంగిలో ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్ దగ్గరలో జరుగుచున్న కోడిపందాలపై దాడి చేసి 15 మంది వ్యక్తులను, రూ.30వేల నగదు, ఒక కోడి,15 బైకులు స్వాధీనం చేసుకుని కేసు రిజిస్టర్ చేశారు.

# 312 మద్యం బాటిళ్లు సీజ్

**ఏలూరు, మేజర్ న్యూస్:** దెందులూరు నియోజకవర్గం ఏలూరు రూరల్ పరిధిలో ఉన్న పత్తికోలలంక గ్రామంలో అక్రమ మద్యం నీ తరలిస్తుండగా పట్టుకున్న ఎక్సైజ్ పోలీస్ సిబ్బంది.ఏపీ 37 టీ ఇ 6306 గల టాటా ఏసీ వాహనంలో 312 మద్యం బాటిల్స్, ఒక ముద్దాయితోపాటు వాహనాన్ని సీజ్ చేసిన అధికారులు.

# కౌంటింగ్ ప్రక్రియ సర్వం సిద్ధం

-కౌంటింగ్ సన్నద్ధంపై నలుగురు ఎన్నికల పరిశీలకుల ఆధ్వర్యంలో సమీక్ష
-కలెక్టర్ / జిల్లా ఎన్నికల అధికారి డా. కే. మాధవీలత

**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** సార్వత్రిక ఎన్నికలు – 2024 కౌంటింగ్ ఏర్పాట్లు విజయవంతంగా నిర్వహించేందుకు రిటర్నింగ్ అధికారులు పూర్తి స్థాయిలో సిద్ధంగా వున్నామని కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి డా.కే.మాధవీలత పేర్కొన్నారు. సార్వత్రిక ఎన్నికలు – 2024 భాగంగా నన్నయ్య యూనివర్సిటీ లో కౌంటింగ్ ఏర్పాట్లు, ఎన్నికల ఓట్ల లెక్కింపుఏర్పాట్లుపై కౌంటింగ్ పరిశీలకులు రిటర్నింగ్ అధికారులతో అంశాల వారిగా సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా.మాధవీలతమాట్లాడుతూ జూన్ 4వ తేదీ మంగళవారం ఓట్ల లెక్కింపు ప్రక్రియ కోసం రిటర్నింగ్ అధికారులు పూర్తి స్థాయిలో సన్నద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు.

ఎన్నికల కమీషన్ నియమ నిబంధనలు,మార్గదర్శకాలు ఖచ్చితంగా పాటిస్తూ నన్నయ్య యూనివర్సిటీ ఏర్పాటు చేసిన పార్లమెంట్, అసెంబ్లీ నియోజక వర్గాలకు సంబంధించి కౌంటింగ్ కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. 17 కౌంటింగ్ కేంద్రాల వద్ద అత్యంత పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామని, 160 పైగా సీసీ కెమెరాల ఏర్పాటు చేశామన్నారు. కౌంటింగ్ పూర్తయిన తర్వాత చేపట్టాల్సిన నివేదికలు పంపడం తదితర కార్యకలాపాలపై అన్నిచర్యలు తీసుకున్నా మన్నారు. సజావుగా కౌంటింగ్ ప్రక్రియను చేపట్టేందుకు సంసిద్ధంగా చేశామన్నారు. కౌంటింగ్ కేంద్రాల్లో మోడల్ కోడ్ ఆఫ్ కాండాక్ట్ ప్రకారం నడుచుకోవాలని రాజకీయ పార్టీలకు, అభ్యర్థులకు, ఏజెంట్స్ స్పష్టం చేశామన్నారు.కౌంటింగ్ కోసం అభ్యర్థులు, ఏజెంట్లకు సుమారు 2500ఐడికార్డులు జారీ చేశామన్నారు.